కారేపల్లి: క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

క్రీస్తు జీవితం.. మహోన్నత సందేశం

ఖమ్మం: నగరంలోని ఓ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

పెనుబల్లి: ప్రార్థనలో పాల్గొన్న మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, వేంసూరు: కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు, సత్తుపల్లి: కిష్టారం చర్చిలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, మధిర: కేక్ కట్ చేస్తున్న వాసిరెడ్డి రామనాథం, తదితరులు, బోనకల్లు: బైబిల్ వ్యాఖ్యలు బోధిస్తున్న పాస్టర్ సదానందం

మధిర రూరల్: బయ్యారం చర్చిలో కేక్ కట్‌చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న భీమ్‌రావ్ పే బ్యాక్ టు ది సొసైటీ సభ్యులు

తిరుమలాయపాలెం: ఏలువారిగూడెం చర్చిలో.., ఖమ్మం రూరల్: బిషప్ ప్రకాశ్‌ను సన్మానిస్తున్న ఫాదర్స్

క్రీస్తు జీవితం శాంతి కాముకానికి మహోన్నత సందేశంగా నిలుస్తుందని వక్తలు, మత పెద్దలు ఉపదేశించారు. ఆయన బోధనలు సర్వ మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రీస్తు జన్మదినం సందర్భంగా జిల్లాలోని విశ్వాసులందరూ క్రిస్మస్ వేడుకులను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి క్రీస్తు జన్మించిన వేళ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభువు జనన వృత్తాంతాన్ని మత బోధకులు.. క్రీస్తు విశ్వాసులకు వివరించారు. బుధవారం ఉదయం నుంచి జిల్లాలోని అన్ని విభాగాల చర్చీల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో ఫాదర్లు దైవోపదేశం చేస్తూ.. సమస్త మానవాళి సన్మార్గంలో నడిచేందుకు క్రీస్తు చేసిన బోధనలు, ఆయన చూపిన శాంతి మార్గాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అందుకని క్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ మానవులందరూ సత్యమార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. అనంతరం అన్ని చర్చీల్లోనూ కేక్‌లు కట్ చేసి విశ్వాసులకు పంచి పెట్టారు. చిన్నారులందరూ క్రిస్మస్ తాతా వేషధారణలతో అలరించారు. ఆయా చర్చీల ప్రాంగణాల్లో క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపే బొమ్మలను కొలువుదీర్చారు. విశ్వాసులను అవి ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఆయన బోధనలు సర్వ మానవాళికి ఆదర్శం
క్రిస్మస్ వేడుకల్లో మత పెద్దల ఉపదేశం
జిల్లా వ్యాప్తంగా ప్రభువు జన్మదినోత్సవం

- నమస్తే నెట్‌వర్క్

కారేపల్లి: దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు, కారేపల్లి: ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

వైరా టౌన్: వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న దాత, వైరా టౌన్: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

రఘునాథపాలెం: దుస్తులు పంపిణీ చేస్తున్న మంద సంజీవరావు, ఖమ్మం వ్యవసాయం: కార్మికులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న తోట రామారావు, సత్తుపల్లి టౌన్: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు, ఖమ్మం రూరల్: మండల కేంద్రంలో విశ్వాసుల ర్యాలీ, ఖమ్మం రూరల్: మాట్లాడుతున్న బిషప్

ఖమ్మం: ఖమ్మం నగరంలోని చర్చిలో ప్రార్థనలో విశ్వాసులు, నగరంలోని ఓ చర్చిలో క్రీస్తు జన్మవృత్తంతాన్ని తెలిపే బొమ్మలు, నగరంలోని ఓ చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు, ఖమ్మం రూరల్: కరుణగిరి చర్చిలో క్రిస్మస్ గీతాలు ఆలపిస్తున్న గాయనీలు, కరుణగిరి చర్చిలోకి వస్తున్న బిషప్ సగిలి ప్రకాశ్

రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలి: పొంగులేటి

ఖమ్మం, డిసెంబర్ 25: ఇక రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ఖమ్మం పటేల్ స్టేడియంలో ఇటీవల జరిగిన సీఎం కప్ ఫుట్‌బాల్ పోటీల్లో ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కే.అనిత అనే విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైంది. ఈ మేరకు విద్యార్థిని అనితను అభినందిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. తన నియోజకవర్గానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లోనూ అనిత సత్తా చాటి పాలేరు నియోజకవర్గానికి, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

28, 29న తెలుగు రాష్ట్రాల స్థాయి భక్త సమ్మేళనం

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 25: శ్రీరామకృష్ణ పరమహంస– స్వామివివేకానంద భావ ప్రచార పరిషత్ తెలుగు రాష్ట్రాల స్థాయి 6వ భక్తసమ్మేళనం ఈ నెల 28, 29 తేదీల్లో సత్తుపల్లిలోని మాధురి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సమ్మేళనానికి హైదరాబాద్ శ్రీరామకృష్ణమఠం అధ్యక్షుడు స్వామి బోధనమయానంద స్వామి మహరాజ్, ఇతర రాష్ట్రాల స్వామీజీలు, మాతాజీలు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు హాజరవుతున్నట్ల పేర్కొన్నారు. సత్తుపల్లి ప్రైవేటు విద్యాసంస్థలు, ఇతర సేవాసేమితుల సహకారంతో శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కువ్వారపు వెంకటలక్ష్మి, W/o. లక్ష్మణ్‌రావు, వయస్సు** : 39 సం॥లు, **నివాసం** : ఇ.నెం.1-99/2, కిష్టారం గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు ప్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిష్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రారు వారి ఇలాఖా, సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామ రెవిన్యూ దాఖలా, కిష్టారం గ్రామ పంచాయితీలో ఉండబడిన 190 చ॥గ॥ల నివేశన స్థలము, అందుగల ఇ.నెం. 2-26 గల 21 x 19.2 = 403 చ॥అ॥ల విస్తీర్ణం, ఇ.నెం. 2-26, అస్సెస్‌మెంట్ నెం. 126 గల ఆర్.సి.సి. బిల్డింగ్ మరియు 10 x 13=130 చ॥అ॥ల విస్తీర్ణం గల ఆర్.సి.సి. రూమ్, వెరసి 533 చ॥గ॥లు, కరెంటు సర్వీసు నెం.34219-00254తో సహా **డాక్యుమెంట్ నెం : 2292/2024** గల గిఫ్టు ఆస్తికి హద్దులు : **తూర్పు** : కంచెపోగు మల్లిక గారి స్థలం – ఆస్తి కొలత 39.7 అడుగులు, **దక్షిణం**: కంచెపోగు ఆదిలక్ష్మి గారి స్థలం – ఆస్తి కొలత 43 అడుగులు, **పడమర**: కిష్టారం నుండి చెరుకుపల్లి పోవు ఆర్ & బి రోడ్డు – ఆస్తి కొలత 39.7 అడుగులు, **ఉత్తరం**: కంచెపోగు మల్లీశ్వరి – ఆస్తి కొలత 43 అడుగులు.
ఇట్లు : **గండ్ర దీనదయాళ్**
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : **9848578963**

నేడు పట్టుబడిన ద్విచక్రవాహనాల వేలం

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 25: సత్తుపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులో పట్టుబడిన మూడు ద్విచక్ర వాహనాలను సత్తుపల్లి ఎక్సైజ్ స్టేషన్ వద్ద గురువారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సత్తుపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనానికి సంబంధించిన అప్‌సెట్ ప్రైస్‌ను 50శాతం సొమ్మును డిపాజిట్‌గా చెల్లించాలని, వేలంలో వాహనం దక్కించుకున్న వారు జీఎస్‌టీ 18 శాతంతో పాటు, మిగిలిన నగదు చెల్లించాలని తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అకాలవర్షం.. అన్నదాత ఆగమాగం

జిల్లాలో చిరు జల్లులకు కల్లాల్లో తడుస్తున్న ధాన్యం
కాపాడుకునేందుకు పరుగులు పెడుతున్న రైతాంగం

మధిర/తిరుమలాయపాలెం/చర్ల/ఆళ్లపల్లి/చండ్రుగొండ/వైరా రూరల్, డిసెంబర్ 25 : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండో రోజు బుధవారం కూడా అకాల వర్షం కురిసింది. కొన్ని మండలాల్లో మోస్తరు వర్షం కురవగా.. మరికొన్ని మండలాల్లో చిరు జల్లులు కురిశాయి. దీంతో రైతులు అప్రమత్తమయ్యారు. తొలిరోజు మంగళవారం కూడా మోస్తరు జల్లులు కురవడంతో కొన్నిచోట్ల కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిచింది. ఇంకొన్ని చోట్ల రైతులు ఉరుకులు పరుగులు పెట్టి ధాన్యంపై టార్పాలిన్లు కప్పి పంటను కాపాడుకున్నారు. రెండు రోజుల నుంచి ఉమ్మడి జిల్లాలో చిరు జల్లులతో కూడిన వర్షం కురుస్తోంది. దీంతో ముఖ్యంగా అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చేతికొచ్చిన పంట అటు కల్లాల్లోని, ఇటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనూ ఆరబోసి ఉండడంతో అది ఎక్కడ తడిసిపోతుందోననే ఆందోళనలో ఉన్నారు. వాతావరణం చల్లబడగానే కొందరు రైతులు అప్రమత్తమై ధాన్యంపై టార్పాలిన్లు కప్పుతుండగా.. మరికొందరు రైతులు చిరు జల్లులు మొదలవగానే ఉరుకులు పరుగులతో తమ పంటలపై పట్టాలు కప్పుతూ జాగ్రత్త పడుతున్నారు. అయితే, తేమ కోసం రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోయగా.. ఇప్పుడు వాతావరణం చల్లబడి వర్షాలు కురుస్తుండడంతో ధాన్యంలో తేమ శాతం మరింత పెరుగుతోంది. దీంతో ఈ పంటను విక్రయించుకునేందుకు రైతులు మళ్లీ ఆ ధాన్యాన్ని ఆరబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా, వాతావరణం చల్లబడడం, మోస్తరు వర్షం కురుస్తుండడం వంటి కారణాల వల్ల జిల్లాలో ఒక్కసారిగా చలి తీవ్రత పెరిగింది.

మధిర: టార్పాలిన్ పట్టాలపై నిలిచిన నీటిని తొలగిస్తున్న రైతులు

తిరుమలాయపాలెం: వెదుళ్లచెరువులో వరి రాసులపై పట్టాలు కప్పిన రైతులు, వైరా రూరల్: వడ్లు ఆరబోస్తున్న రైతులు

నారాయణపురం మైనర్ కాలువకు మరమ్మతులు చేపట్టాలి

బోనకల్లు, డిసెంబర్ 25: బీబీసీ నుంచి నారాయణపురం మైనర్ కాలువకు మరమ్మతులు చేపట్టాలని, వృధాగా పోతున్న సాగర్‌నీటి జలాలను సద్వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు సంబంధిత అధికారులను కోరారు. బోనకల్లులోని నారాయణపురం మైనర్‌కాలువను సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ మైనర్ కాలువలో చెత్తాచెదారం, పిచ్చి చెట్లు పెరిగి సాగర్‌జలాలు వృధాగా తండాలోకి, ఫ్లాట్లలోకి ప్రవహిస్తుందన్నారు. దీంతో తండావాసులకు, పరిసరాల్లో నివసముండే వారికి ఈగలు, దోమ కాటుతో అనారోగ్యం పాలవుతున్నారన్నారు. తక్షణమే కాలువకు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. కాలువను పరిశీలించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు, బోనకల్లు పీఏసీఎస్ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు గొల్లపల్లి కృష్ణారావు తదితరులు ఉన్నారు.

మైనర్‌కాలువను పరిశీలిస్తున్న నాయకులు

ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కారేపల్లి, డిసెంబర్ 25: అకాల వర్షానికి ధాన్యం తడవకుండా రైతులు ముందస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని జైకిసాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారి అప్పారావు సూచించారు. బుధవారం మండలంలోని మాదారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు కల్లాలలో ఆరబోయిన వరిధాన్యం తడవకుండా పట్టాలు కప్పుకోవాలన్నారు. కార్యక్రమంలో అజ్మీర శారద, చంద్రకళ, కుర్ర నర్మద, వెంకటమ్మ, భారతి, లక్ష్మి, ఝాన్సీ, దూలమ్మ, సుజాత, సుధ, కుర్ర శ్రీను, కోయిన శ్రీను పాల్గొన్నారు.

28న సీపీఎం (ఎల్) న్యూడెమోక్రసీ విలీన సభ

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 25: సీపీఎం(ఎల్) న్యూడెమోక్రసీ విలీన సభ ఈ నెల 28వ తేదీన హైదరాబాద్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు న్యూడెమోక్రసీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్‌కే ఉమర్ తెలిపారు. బుధవారం స్థానిక బస్టాండ్ సమీపంలో విలీన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సభలో ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విప్లవభక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం(ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు పుంజ కృష్ణ, ముదిగొండ మల్లన్న, మారుతి, రాఘవులు, రాధాలక్ష్మి, కృష్ణమ్మ పాల్గొన్నారు.

గోదా అమ్మవారికి సారే అందజేత

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 25: మండలంలోని రేజర్ల వికాస తరంగిణి భక్తబృందం, ప్రముఖ ప్రవచన కర్త నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యస్వామి ఆధ్వర్యంలో మంగళగిరిలో ధనుర్మాసం నిర్వహిస్తున్న పరమహంస పరివ్రాజకులు, పద్మభూషణం శ్రీత్రిదండి చినజీయర్‌స్వామిని బుధవారం కలిసి గోదా అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ సందర్భంగా చిన్నజీయర్‌స్వామి గోష్ఠి మంగళాశాసనం చేసి రామకృష్ణమాచార్యులును సత్కరించారు. కార్యక్రమంలో అమరవాది కృష్ణచైతన్య, సాయికిరణ్‌కిషోర్, బాలలీలాకృష్ణ, కృష్ణస్వామి, రామారావు, కొనకళ్ల సత్యావతి, రత్నకుమారి, కోటేశ్వరి, వనమాలక్ష్మి, సీత, సంధ్యారాణి పాల్గొన్నారు.

బచ్చోడు కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలి

తిరుమలాయపాలెం, డిసెంబర్ 25: మండలంలోని బచ్చోడు కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం అఖిల పక్షం నాయకులు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ ప్రభుత్వం చిన్న గ్రామపంచాయతీలు, నూతన మండలాలను ఏర్పా టు చేశారన్నారు. తిరుమలాయపాలెం మండలం విస్తీర్ణం పెద్దదిగా ఉన్నందున పరిసర గ్రామాలను కలుపుతూ బచ్చోడు కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు తిమ్మిడి హనుమంతరావు, జక్కుల యాదగిరి, బింగి రమేశ్ పాల్గొన్నారు.

సైకిల్‌పై శబరిమలైకు ...

సత్తుపల్లి, డిసెంబర్ 25: పట్టణానికి చెందిన బేతిని శేషగిరిస్వామి 5వ సారి శబరిమలైకు సైకిల్‌పై బయలుదేరారు. శ్రీహరిహరాత్మక అయ్యప్పస్వామి దేవాలయం ధర్మకర్త, కార్యనిర్వహణ కమిటీ సభ్యులు బేతిని శేషగిరిరావు బుధవారం ఉదయం ఇరుముడి పూజాకార్యక్రమాన్ని పూర్తి చేసుకొని సైకిల్‌యాత్ర బయలుదేరి వెళ్లారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు దోసపాటి అమరలింగేశ్వరరావు, కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, భీమిశెట్టి శ్రీనివాసరావు, పాలిశెట్టి శివకుమార్, దురిశేటి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ఖమ్మం రూరల్, డిసెంబర్ 25: విద్యుదాఘాతంతో రైతు మృతిచెందిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని ముత్యాలగూడెం గ్రామానికి చెందిన తాటికొండ రామారావు (50) బుధవారం రోజువారీగా పొలం పనుల కోసం పొలానికి వెళ్లాడు. కరెంటు మోటర్‌కు చెందిన విద్యుత్ వైర్లు తెగిపడి ఉండడాన్ని గమనించకపోవడంతో వైర్లు తగిలి అక్కడక్కడే మృతి చెందాడు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న కూసుమంచి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహం పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ కాలనీలో చైన్ స్నాచింగ్

రఘునాథపాలెం, డిసెంబర్ 25: ఖమ్మం 12వ డివిజన్ పరిధిలోని పోలీస్ కాలనీలో చైన్ స్నాచింగ్ జరిగింది. సీఐ భానుప్రకాశ్ కథనం ప్రకారం.. పోలీస్ కాలనీకి చెందిన లక్ష్మీ అనే మహిళ ప్రధాన రోడ్డులో బుధవారం నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి బైక్‌పై వచ్చిన వ్యక్తులు.. ఆ మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లారు. ఈ క్రమంలో చైన్ కొంత భాగం మహిళ వద్దనే ఉంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

రఘునాథపాలెం, డిసెంబర్ 25: మండలంలోని కోటపాడు విద్యుత్ సబ్ స్టేషన్‌లో రహస్యంగా పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు రఘునాథాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ బుధవారం తెలిపారు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ.22,500 నగదు, నాలుగు బైకులు, సెల్‌ఫోన్లు స్వాధీన పర్చుకున్నట్లు వివరించారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బీరు సీసా పగులగొట్టి యువకుడిపై దాడి

మధిర (చింతకాని), డిసెంబర్ 25: బీరు సీసా పగులగొట్టి ఓ యువకుడిని గాయపర్చిన ఘటన చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామంలోని కొంతమంది యువకులు మద్యం మత్తులో ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో కొందరు యువకులు బీరు సీసా పగులగొట్టి అమర్లపూడి వరుణ్‌పై దాడి చేశారు. దీంతో వరుణ్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 అంబులెన్స్ వాహనంలో అతడిని ఖమ్మం అస్పత్రికి తరలించారు. స్థానిక ఎస్ఐ నాగుల్‌మీరా ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేత్రదానం

బోనకల్లు, డిసెంబర్ 25: మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కలవల వెంకటేశ్వర్లు(80) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. మృతుడి నేత్రాలను ఆయన కుమారులు నాగేశ్వరరావు, సుబ్బారావు, లక్ష్మీనారాయణ ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు. ఖమ్మం నేత్రనిధి సెక్రటరీ ఆర్ఏ పద్మనాభం వైద్యులతో వచ్చి నేత్రాలను సేకరించారు. వెంకటేశ్వర్లు మృతదేహానికి మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొనకంచి నాగరాజు, నాయకులు తన్నీరు పుల్లారావు, హనుమంతరావు, కిలారు సురేశ్, యర్రంశెట్టి సుబ్బారావు, చిట్టిమోదు నాగేశ్వరరావు, సందర్శించి నివాళి అర్పించారు.

నిత్యఅన్నదానానికి రూ.లక్ష విరాళం

ఎర్రుపాలెం, డిసెంబర్ 25: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కృష్ణలంకకు చెందిన చెరుకు జయదీప్, ప్రీతి దంపతులు బుధవారం రూ.1,00,116 ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావుకు అందజేశారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలకు ఆలయ శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ, సూపరింటెండెంట్ విజయలక్ష్మి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.